బోథ్ ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవోను సన్మానిస్తున్న ఎంపీటీసీ జుగదిరావ్, మాజీ సర్పంచ్ విజయ్

బోథ్, ఫిబ్రవరి 16 : నక్కలవాడ గ్రామ పంచాయతీకి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా వచ్చిన ఎల్ రమేశ్, ఎంపీవో మహేందర్‌రెడ్డిని శుక్రవారం కర త్వాడ ఎంపీటీసీ గొడం జుగదిరావ్, మాజీ సర్పంచ్ కొడప విజయ్ శాలువాలతో సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్

గుడిహత్నూర్, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాజాత బృందం పాటల రూపంలో విద్యార్థులకు వివరించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ వాహనాలు నడి పేటప్పుడు హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ తప్పక కలిగి ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపరాదని విద్యార్థులకు సూచిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

జైనథ్, ఫిబ్రవరి 16: బేలలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో శుక్రవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలను జిల్లా ఇంట ర్మీడియట్ విద్యాధికారి రవీందర్ కుమార్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరుశాతం, కనీస సౌకర్యాల గురించి పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వార్షిక, ఎంసెట్, నీట్ పరీక్షల గురించి అవగాహన కల్పించారు. ఆయన వెంట కళా శాల ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్, మురళీధర్ ఉన్నారు.

బోథ్ సీఐగా రమేశ్

బోథ్, ఫిబ్రవరి 16 : బోథ్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బానోత్ రమేశ్ శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. మహ బూబాబాద్ రూరల్ సీఐగా పని చేసిన ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ సీఐగా పని చేసిన భీమేశ్ ఇచ్చోడకు బది లీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ మాట్లా డుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం సహకరించాలన్నారు. న్యాయం కోసం నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలు తెలపవచ్చన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

నేరడిగొండలో: ర్యాలీ తీస్తున్న టోల్‌ప్లాజా ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు



ఇంద్రవెల్లి: సమ్మె చేపడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

- అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన, పంచాయతీ కార్మికులు ఆందోళన

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి16: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు అన్నారు. శనివారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా మండల కేంద్రంలో అంగన్‌వాడీలతో పాటు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవ త్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి ఉద్యోగాలు కల్పించలేదన్నారు. బీజేపీ ప్రభుత్వా నికి తగినగుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభద్ర, నాగుబాయి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: ఆందోళన చేస్తున్న రైతులు

కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో..

జైనథ్(బేల), ఫిబ్రవరి 16 : బేలలో అంబేద్కర్ కూడలి వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధా నాలను నిరసిస్తూ శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గంగన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు వర్కర్లపై చిన్న చూపు చూస్తున్నదని అన్నారు. చాలీచాలని వేతనాలు తీసుకుంటున్న కార్మి కుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని కోరారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లిం చాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలని, ధరల పెరుగు దలను అరికట్టాలని, ఆహార, నిత్యావసర వస్తువులపై జీఎస్టీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్మికుల ర్యాలీ

నేరడిగొండ, ఫిబ్రవరి 15 : రోల్‌మామడ టోల్ ప్లాజా కార్మికులు శుక్రవారం నేరడిగొండలో నిరసన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కమిటీ, టోల్‌ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ అధ్య క్షుడు నక్క లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దా మని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టోల్‌ప్లాజా ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

రైతుల సంఘాల ఆధ్వర్యంలో..

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 : వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఆరోపించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు శుక్రవార గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్‌గూడ గ్రామంలోని ప్రధాన రహదారిపై రైతులు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనతో వాహ నాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. స్వామినాథన్ కమిటీ సిఫారసులను పకడ్బం దీగా అమలు చేయా లని డిమాండ్ చేశారు.

గుడిహత్నూర్: సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, భవన నిర్మాణ కార్మికులు

గుడిహత్నూర్, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, భవన నిర్మాణ కార్మికులు, ఆశ కార్యకర్తలు సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కే ఉస్మాన్, మండ లాధ్యక్షుడు మోహితే మారుతి, అంగన్‌వాడీ టీచర్ల సంఘం మండల అధ్యక్షురాలు ఛాయా, సంఘ సభ్యులు గంగన్న, ఉమాకాంత్, కుందన్, బాలాజీ, ప్రమోద్, ఇందుమతి, ఆర్ సంగీత, సురేఖ, జంగు బాయి పాల్గొన్నారు.

భీంపూర్, ఫిబ్రవరి 16 : భీంపూర్, తాంసి, తలమ డుగు మండల కేంద్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన, పంచాయతీ కార్మి కులు ఆందోళన చేపట్టి తహసీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ,ఆశకార్యకర్తలు, మధ్యాహ్న భోజన, పంచాయతీ కార్మికులు, సంఘం నాయకులు వెంకటమ్మ, సరిత, స్వామి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 16: రైతులు డిమాండ్ చేస్తున్న సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర నాయకుడు నేతావత్ రాందాస్ అన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలో సీఐ టీయూ కార్మికులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

నార్నూర్, ఫిబ్రవరి 16 : కార్మికుల సమస్యలు పరి ష్కరించాలని భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వ ర్యంలో ర్యాలీ తీశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి నవీన్‌కుమార్, మండలాధ్యక్షుడు జాడే నాందేవ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ఉట్నూర్: ర్యాలీ తీస్తున్న కార్మికులు, రైతులు

జైనథ్: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్మికులు

బాలికలు ఉన్నత చదువులు చదవాలి

అవగాహన కల్పిస్తున్న జెండర్ స్పెషాలిస్ట్ కృష్ణవేణి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 : గిరి జన బాలికలు ఉన్నత చదువులు చదవాలని జిల్లా మహిళా కేంద్రం సాధికారత జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి అన్నారు. శుక్రవారం ఆది లాబాద్ రూరల్ మండలం పందిరిలొద్ది గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహి ళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. లింగ సమానత్వం సాధించినప్పుడే సమా జంలో మహిళలపై జరుగుతున్న హింస అరి కట్టవచ్చని పేర్కొన్నారు. గిరిజన మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో జెండర్ స్పెషలిస్ట్ కోటేశ్వర్, ఆర్థిక అక్ష రాస్యత నిపుణుడు నిఖిల్, అంగన్‌వాడీ టీచర్ సురేఖ, గర్భిణులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

నిరసన తెలుపుతున్న టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘం నాయకులు

ఎదులాపురం, ఫిబ్రవరి16 : పాత పింఛన్ విధానాన్ని యథావిధిగా అమలు చేయాలని టీఎన్జీవోస్ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఆదాయ పన్ను పరి మితి పెంచాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగు లను క్రమబద్ధీకరించాలన్నారు కార్యక్ర మంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన



ఎంపికైన వారి జాబితాను ప్రిన్సిపాల్‌కు అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ శుక్ర వారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఇందులో 122 మంది హాజరు కాగా 32 మంది షార్ట్‌లిస్ట్ అయినట్లు ప్రిన్సిపాల్ జలగం అనిత తెలిపారు. వీరికి తదుపరి ఇంటర్వ్యూ హైదరాబాద్‌లో ఉంటుందని తెలిపారు. ఎంపికైన వారికి ఆది లాబాద్‌లో పోస్టింగ్ ఉంటుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జలగం అనిత, వైస్‌ప్రిన్సిపాల్ ప్రభాత్ రావ్, కోఆర్డి నేటర్ కోటయ్య, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి సురేశ్ నాయక్ పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి

బోథ్, ఫిబ్రవరి 16: అజ్జర్-వజ్జర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మహాదుగూడ, జైతు గూడ, నాగుగూడ, కేశవ్‌గూడ, లేండిగూడ గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని గిరిజనులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ రమేశ్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గిరిజనులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొ న్నారు. నీటి సమస్య తీర్చే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తుడుందెబ్బ సొనాల కమిటీ అధ్యక్షుడు జుగ్నాక్ మారుతి, కార్యనిర్వాహక అధ్యక్షుడు పేస్వే సంగ్రాం, ఉపాధ్యక్షుడు మానిక్‌రావ్, కార్యదర్శులు భీంరావ్, శంభు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులపై దృష్టి సారించాలి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తున్న డీఈవో ప్రణీత

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 16: పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఈవో ప్రణీత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలిం చారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారనే విషయంపై ఆరా తీశారు. అనంతరం ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు చదివేలా చూడా ల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని గుర్తుచేశారు. ఆయన వెంట ఎస్‌వో నారా యణ, ప్రధానోపాధ్యాయుడు నరేశ్, ఉపా ధ్యాయులు ఉన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

బజార్‌హత్నూర్‌లో వర్మికంపోస్టును పరిశీలిస్తున్న ఎంపీవో

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 16: స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా దేగామ, బజార్‌హత్నూర్, జాతర్ల గ్రామాల్లో పారిశుధ్య పనులు కొనసా గుతున్నాయి. ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో గ్రామస్తులకు పారిశుధ్యం, తడి, పొడి చెత్తపై కార్యదర్శులు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో చేపడుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం ఎంపీవో అతుల్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యద ర్శులు నిరంతరం ప్రజలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంటూ గ్రామాల్లో తిరు గుతూ వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. అలాగే పల్లెప్రకృతి వనంలోని చెట్లకు మూడు పూటల నీరు పట్టాలని సూచించారు. కార్యక్ర మంలో పంచాయతీల ప్రత్యేకాధికారులు హీరలాల్, ప్రమోద్‌రెడ్డి, పర్వేజ్, పంచాయతీ కార్యదర్శి సునీల్‌రెడ్డి, శంకర్, నవనీత, మాజీ సర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

18న సీవోఈ ప్రవేశ పరీక్ష

ఎదులాపురం, ఫిబ్రవరి 16 : తెలం గాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యు కేషనల్ సొసైటీ (టీటీడబ్ల్యూఆర్ఈఐ ఎస్) కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీవోఈ) ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్‌టి కెట్లు TTREIS. COM.IN వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను ఈ నెల 18వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరగుతుందని పేర్కొన్నారు.

హత్య కేసులో నలుగురికి జైలు

ఎదులాపురం, ఫిబ్రవరి 16 : జంట హత్యల కేసులో నలుగురికి 10 సంవత్స రాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ఒక్కొ క్కరికి రూ.20 వేలు జరిమానా విధిస్తూ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శివ రాంప్రసాద్ శుక్రవారం తీర్పు వెల్లడించి నట్లు లైజన్ అధికారి జీ పండరి తెలి పారు. ఇచ్చోడ మండలం గుండాల గ్రామంలో 27 అక్టోబర్ 2021లో ఉర్సు ఉత్సవాలకు పోలీసు అనుమతి లేకుండా డీజే పెట్టి దర్గా వద్ద ఉత్సవాలు నిర్వహి స్తున్నారు. ఇచ్చోడ పోలీసులు డీజే సౌండ్ సిస్టం స్వాధీనానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో గ్రామస్తులు అబ్దుల్ రషీద్ తన అనుచర వర్గంతో కలిసి మోబిన్ వర్గం వారే పోలీసులకు సమాచారం ఇచ్చి ఉంటారని అనుమానంతో అబ్దుల్ రషీద్ వారి వర్గాన్ని రెచ్చగొట్టారు. ఆ వర్గం వారు గొడ్డల్లు, కర్రలు, కత్తులతో మోబిన్ వర్గంపై దాడి చేశారు. పారిపోతున్న సిరాజ్ తలపై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచారు. అలాగే షేక్ జహీరుద్దీన్, షేక్ జహాలను వెంబడించి గొడ్డల్లతో హతమా ర్చారు. ఈ కేసులో ఇచ్చోడ సీఐ వై రమే శ్‌బాబు 17 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇందులో అప్పటి నార్నూర్, ఇచ్చోడ సీఐలు ప్రేమ్ కుమార్, నైలు సాక్షంతో పాటు 30 మంది సాక్షులను విచారించారు. కేసు రుజువు కావడంతో అబ్దుల్ రషీద్, షేక్. రఫీక్, షేక్ రబ్బాన్, షేక్ షకీల్‌లకు 10 సంవత్సరాల కఠిన కా రాగారశిక్ష, ఒక్కొక్కరికి రూ.20వేలు జరి మానా విధించారు.

మూల్యాంకనం పరిశీలన

సిరికొండలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 16 : సిరికొండలోని కేజీబీవీ, జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు రిమ్మ, రాయిగూడ ఆశ్రమ పాఠశాలల్లో శుక్ర వారం పదో తరగతి మూల్యాంకనాన్ని టీం లీడర్ సురేశ్ జోషి ఆధ్వ ర్యంలో అధికారులు పరిశీలించారు. అలాగే ఇచ్చోడలోని కేజీబీవీ, వివేక నంద పాఠశాలల్లో మూల్యాంకనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నిర్వ హించిన ఎఫ్ఏ-1 నుంచి ఎఫ్ఏ-4, ఎస్ఏ-1, 2 సంబంధిత విషయ నిపుణులు మార్కులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో టీమ్ సభ్యులు ధ్రువీకరణపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు వేణుగోపాల్, విజయ్‌ప్రకాశ్, కేజీబీవీ ప్రత్యేకాధికారులు మల్లిక, సంధ్యారాణి, టీం సభ్యులు శ్రీనివాస్, దీపక్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

నేరడిగొండ, ఫిబ్రవరి 16 : అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా పని చేయడం లేదని ఫిర్యాదు రావడంతో శుక్రవారం సీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్ మంజుల సావర్గాం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రానికి ఆయా విధులకు హాజరుకాలేదని, పిల్లల హాజరు శాతం తక్కువగా ఉందని తెలిపారు. అనంతరం రాజులతండా అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం బాగుందని, లబ్ధిదారులకు టీహెచ్ఆర్ సక్రమంగా పంపిణీ చేశారని తెలిపారు. బుర్కపల్లి అంగన్‌వాడీ కేంద్రం గది చిన్నదిగా ఉండడంతో వేరే చోటుకు మార్చాలని సూచించారు. రాజుర గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. టీచర్లు ప్రీ స్కూల్ కార్యక్రమాలు టైం టేబుల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, టీచర్లు ఆయాలు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వారి వెంట అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

పరామర్శ

పరమయ్యను పరామర్శిస్తున్న ధరణి రాజేశ్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 16 : పాత ఉట్నూర్‌కు చెందిన డోలి పరమయ్య రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయనను శుక్రవారం బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి జుబేర్ ఖాన్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కొల్లూరి స్వామి, నాయకులు రెడ్డి రాజు, రాహుల్ ఉన్నారు.

ఆర్టీసీ కార్గో ద్వారా మేడారం ప్రసాదం

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: ఆర్టీసీ కార్గో ద్వారా మేడారం ప్రసాదం పొందవచ్చని ఆదిలాబాద్ ఆర్టీసీ డీఎం కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసాదం కోసం భక్తులు కేవలం రూ.299 మాత్రమే చెల్లించి, ఆర్టీసీ కార్గో ఏజెంట్, కార్గో ఆఫీస్, ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వద్ద బుక్ చేసుకోవచ్చని, ఈ బుకింగ్ అవకాశం ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు ఉంటుం దని తెలిపారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

భీంపూర్, ఫిబ్రవరి16: గర్భిణులు వైద్యులు సూచించిన విధంగా పౌష్టికాహారం తీసుకోవాలని భీంపూర్ పీహెచ్‌సీ వైద్యా ధికారి నిఖిల్‌రాజ్ సూచించారు. భీంపూర్ పీహెచ్‌సీలో శుక్ర వారం తాంసి మండలం గిరిగాం వెల్‌నెస్ సెంటర్ పరిధిలోని 21 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వైద్యాధి కారి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది ప్రవీణ, సంధ్యారాణి, సరస్వతి, విష్ణు, సంతోష్, విలాస్, అశోక్ పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంతో ఎన్నికల బాండ్లు రద్దు

బోథ్, ఫిబ్రవరి 16: సమాచార హక్కు చట్టం-2005 మూలంగా ఎన్నికల బాండ్లను సుప్రీంకోర్టు రద్దు చేసింది సీపీఐ మండల సహాయ కార్యదర్శి షేక్ షాకీర్ అన్నారు. శుక్రవారం బోథ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలు అందేవన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా బాండ్ల వివరాలు తెలుసుకోవడానికి గతంలో ప్రయత్నిం చిన రాజకీయ పార్టీలు గోప్యత అంటూ దాటవేసేవన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పుతో ఏ పార్టీకి ఎవరెంత విరాళం ఇచ్చారో దేశంలోని ప్రతి పౌరుడు తెలుసుకునే వీలు ఏర్ప డిందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

ఉట్నూర్, ఫిబ్రవరి 15: ఖానాపూర్ నియోజకవర్గంలోని సమ స్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు శుక్రవారం శాస నసభ సమావేశాల అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని తన చాంబ ర్‌లో కలిసి విన్నవించారు. దీనికి స్పందించిన సీఎం సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

జైనథ్, ఫిబ్రవరి 16 : అంకోలి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.3 లక్షలు, మాండగడలో రూ.10 లక్షలు, పెండల్‌వాడలో రూ.14 లక్షలతో చేపట్టే అభివృద్ధి పను లకు శుక్రవారం జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మునిగెల విఠల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.